

తెలంగాణ పత్రిక

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 288 సోమవారం 23 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

అమెరికా లేఖను కనీసం చదవకుండా వెనక్కి.. ట్రంప్ పిలుపు పటించుకోని కిమ్..!



కేసీఆర్, జగన్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్ మొదలైంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలను వందశాతం పాటిస్తామని.. మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ, పీసీసీ సలహా కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల కోసమే తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి విషయాలను మైక్లో చెప్పాలని, చెడు విషయాలను చెవిలో చెప్పాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.

వివరాలు 2లో..

రోడ్డెక్కి పార్టీ పరువు తీయకండి : సీఎం రేవంత్ అసహనం

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నాయకులు, ఎమ్మెల్యేల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కొందరు ఎమ్మెల్యేలు బహిరంగంగా చేస్తున్న విమర్శలు, అసంతృప్తి గళాలపై స్పందించిన ఆయన, పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

వివరాలు 2లో..

రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా మంత్రి తుమ్మల నయా ప్రతిపాదన

ఆయిల్‌పామ్ రైతులకు విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన చేశారు. బహిరంగ విద్యుత్ తీగల స్థానంలో ఏబీ కేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

వివరాలు 2లో..



తెలంగాణలో ష్నైడర్ సంస్థ విస్తరణకు పూర్తి సహకారం అందిస్తాం: భట్టి విక్రమార్క

డేటా సెంటర్ల హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. పారిస్‌లో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు.

వివరాలు 2లో..



టెన్త్ సర్టిఫికెట్లలో మార్పులు కావాలా?.. ఇక మీసేవలోనే దరఖాస్తు!

- టెన్త్ సర్టిఫికెట్ సవరణలు ఇకపై మీసేవ ద్వారానే
- మాన్యువల్, ఆఫ్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ రద్దు
- ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుల పరిశీలన, ఆమోదం ప్రక్రియ
- పారదర్శకత, వేగవంతమైన సేవలే లక్ష్యమన్న విద్యాశాఖ

2

ముక్త్ నషా ఈవెంట్‌కు ప్రభాస్‌ను ఆహ్వానించిన కిషన్ రెడ్డి.. ప్రత్యేక టీషర్ట్‌ల ఆవిష్కరణ



2

కేంద్రం సహకరించకపోయినా తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి: సందీప్ కుమార్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తగినంత సహాయ సహకారాలు అందించకపోయినా.. ఎల్లినో కరవును ఎదుర్కొంటూ.. అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు పరుస్తున్నామని నూతన ఏఐసీసీ ఇన్‌చార్జి బీఎం సందీప్ కుమార్ పేర్కొన్నారు.

2

తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్.. : బండి సంజయ్

రేవంత్ రెడ్డికి బీజేపీ అంటే భయమని.. తెలంగాణలో త్వరలోనే బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని కేంద్ర సహాయక మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు.

వివరాలు 2లో..

కేసీఆర్, జగన్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్ మొదలైంది :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన పలు కార్యక్రమాలను ప్రస్తుతం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ ప్రాజెక్టుల అంశంపై మాట్లాడుతూ.. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకం 2022లో కేసీఆర్, జగన్ హయాంలోనే ప్రారంభమైందని.. జల్ జీవన్ మిషన్ కింద రూ.1,580 కోట్లకు సంబంధించిన జీవో కూడా అప్పుడే వచ్చిందని వివరించారు.

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కూడా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని, 299 టీఎంసీల నీటి వినియోగానికి కేసీఆర్ సంతకం చేయడం ఆధారంగానే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని ఆరోపించారు. తెలంగాణలో ప్రాజెక్టుల భూసేకరణకు కూడా కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

అమెరికా లేఖను కనీసం చదవకుండా వెనక్కి.. ట్రంప్ పిలుపు పటించుకోని కిమ్..!

కిమ్ జోంగ్ ఉన్ తో చర్చలు జరపాలన్న ట్రంప్ ప్లాన్ అవమానకర ఘటనతో ముగిసింది. అమెరికా అధ్యక్షుడు గతేడాది నుంచి ఉత్తరకొరియా అధినేతతో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న కమ్యూనికేషన్ ఛానల్స్, ఫోన్ లైన్స్ ద్వారా ప్రయత్నించినా.. కిమ్ వైపు నుంచి ప్రతిస్పందన రాలేదు. చివరికి ట్రంప్ ఇటీవల ఓ లేఖను రాసి కిమ్ జోంగ్ ఉన్ కు చేరవేయాలని అమెరికా అధికారులకు అందజేశారు. అయితే.. ఇందుకోసం అధికారులు ఓ అసాధారణ ప్లాన్ రచించారు. మాన్హట్టన్ లోని ఐరాస భవనంలో ఉన్న ఉత్తరకొరియా శాశ్వత ప్రతినిధికి ఇవ్వాలని భావించారు.

అమెరికా అధికారులు ఉత్తరకొరియా కార్యాలయం బయట చాలా సేపు ఎదురు చూశారు. ఈ క్రమంలో అటుగా నడుచుకొంటూ వెళుతున్న ఓ ఉత్తరకొరియా దౌత్యవేత్త చేతికి దానిని అందజేశారు. అతడు ఆ లేఖను తీసుకొన్నాక ఐరాస సమావేశంలో హాజరై.. తిరిగి వెళ్లే సమయంలో అమెరికా ప్రతినిధుల ఎదురుగా ఉన్న బల్లపై పెట్టేసి వెళ్లిపోయారు. ఆ లేఖ సీల్ కూడా ఓపెన్ చేయకపోవడం గమనార్హం. ఈ విషయాన్ని వాల్టేట్ జర్నల్ కథనంలో పేర్కొంది.

ట్రంప్ ఆసియా పర్యటన వేళ కూడా కిమ్తో భేటీకి తీవ్రంగా యత్నించారు. కానీ, ఉత్తరకొరియ వైపు నుంచి వచ్చిన షరతులు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేకపోవడంతో.. చేసేదేమీ లేక తిరిగి అమెరికా చేరుకొన్నారు.

తెలంగాణలో ష్నైడర్ సంస్థ విస్తరణకు పూర్తి సహకారం అందిస్తాం : భట్టి విక్రమార్క

డేటా సెంటర్ల హబ్గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. పారిస్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 30వ తేదీన ష్నైడర్ నూతన కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో తయారీ సామర్థ్యాలను ష్నైడర్ సంస్థ విస్తరించాలని సూచించారు.

5 వేల మందికి పైగా ఉపాధి.. డేటా సెంటర్ల రంగంలో భారీ పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని భట్టి విక్రమార్క వివరించారు. విద్యుదీకరణ, డిజిటలైజేషన్, ఆటోమేషన్కు తెలంగాణలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ప్రస్తావించారు. తెలంగాణలో ఇప్పటికే ష్నైడర్కు తయారీ, పరిశోధన యూనిట్లను నెలకొల్పుతున్నట్లు చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఈ సంస్థ ద్వారా 5 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి లైట్హౌస్ యూనిట్గా తెలంగాణ కేంద్రానికి గుర్తింపు ఉందని వివరించారు. తెలంగాణలో ష్నైడర్ సంస్థ విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

టెన్త్ సర్టిఫికెట్లలో మార్పులు కావాలా?.. ఇక మీసేవలోనే దరఖాస్తు!

తెలంగాణలో పదో తరగతి (ఎస్ఎస్సీ) సర్టిఫికెట్లలోని వివరాల సవరణ ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా ఆన్లైన్లోకి మార్చింది. ఇకపై పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ వంటి మార్పుల కోసం విద్యార్థులు మీసేవ కేంద్రాల ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు మాన్యువల్ లేదా ఆఫ్లైన్ దరఖాస్తులను స్వీకరించబోమని, అన్ని జిల్లాల విద్యాధికారులకు, మండల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

కొత్త విధానం ప్రకారం, విద్యార్థులు మీసేవ కేంద్రంలో అవసరమైన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తును వారు చదివిన పాఠశాల హెడ్మాస్టర్కు ఆన్లైన్లో పంపుతారు. హెడ్మాస్టర్ స్టూడెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్లో వివరాలు పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలను ఐఎస్ఎంఎస్ పోర్టల్లో అప్లోడ్ చేసి, తమ అభిప్రాయంతో ఉన్నతాధికారులకు ఫార్వార్డ్ చేస్తారు.

అక్కడి నుంచి దరఖాస్తు మండల విద్యాధికారి (ఎంఈవో), జిల్లా విద్యాధికారి (డీఈవో) కార్యాలయాలకు వెళ్తుంది. వివిధ స్థాయిల్లో క్షుణ్ణంగా పరిశీలన పూర్తయ్యాక, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ తుది ఆమోదం తెలుపుతాయి. అనంతరం సవరించిన మెమోను ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతారు. విద్యార్థులు దానిని డౌన్లోడ్ చేసుకోవచ్చు. గతంలో విద్యార్థులు ఫీజును బ్యాంకు చలాన్ ద్వారా చెల్లించి, మాన్యువల్గా దరఖాస్తు చేసుకోవాల్సి ఉండేది. ఈ విధానంలో జాప్యం జరుగుతోందని, కొత్త ఆన్లైన్ ప్రక్రియ ద్వారా పారదర్శకత పెరగడంతో పాటు సవరణలు వేగంగా పూర్తవుతాయని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఇకపై డైరెక్టర్ కార్యాలయానికి నేరుగా మాన్యువల్ ప్రతిపాదనలు పంపినా వాటిని పరిగణనలోకి తీసుకోబోమని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పష్టం చేశారు.

రోడ్డెక్కి పార్టీ పరువు తీయకండి: సీఎం రేవంత్ అసహనం



సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, పార్టీలో క్షేత్రస్థాయిలో పనిచేసే వారి కంటే సలహాలు ఇచ్చే వారే ఎక్కువయ్యారని వ్యాఖ్యానించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 'అందరూ నాకు సలహాలు ఇచ్చే వారే.. పని చేసే వారు లేరు. మంచి మైక్లో చెప్పండి..చెడు నా చెవిలో చెప్పండి. ఇక నుంచి రోడ్లెక్కి మాట్లాడి పార్టీ పరువు తీయకండి' అని ఆయన నేతలకు హితువు పలికారు.

మరోవైపు, ఇటీవల బహిరంగ వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజ్గోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పీఏసీ సమావేశంలో పలువురు సీనియర్ నేతలు డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే, సీఎం రేవంత్ ఆ విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరించారు. 'ఈ ఒక్కసారికి వారిని వదిలేద్దాం. మరోసారి పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగేలా బహిరంగంగా మాట్లాడితే అప్పుడు కచ్చితంగా చర్యలు తీసుకుందాం'అని స్పష్టం చేశారు.

రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా మంత్రి తుమ్మల నయా ప్రతిపాదన

ఆయిల్పామ్ రైతులకు విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన చేశారు. బహిరంగ విద్యుత్ తీగల స్థానంలో ఏబీ కేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి ఈ ప్రతిపాదనను తీసుకువచ్చారు. ఈరోజు (ఆదివారం) మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్ల కారణంగా ఆయిల్పామ్ తోటల్లో మొక్కల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. దీనివల్ల ఎకరాకు 6 నుంచి 8 మొక్కలు నాటే అవకాశాన్ని అన్నదాతలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు.

35 ఏళ్లలో రూ.27.45 లక్షల స్థూల ఆదాయం..

ఏబీ కేబుల్స్ ఏర్పాటుతో సాగు భూమిని పూర్తిస్థాయిలో వినియోగించడానికి అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల వివరించారు. నిర్మల్ జిల్లా కనకాపూర్లో క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ సమస్య వెలుగులోకి వచ్చిందని అన్నారు. 20 ఆయిల్పామ్ మొక్కల ద్వారా 35 ఏళ్లలో రూ.27.45 లక్షల స్థూల ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. విద్యుత్ లైన్ను ఏబీ కేబుల్గా మార్చేందుకు అయ్యే ఖర్చు కేవలం రూ.1.45 లక్షలని తెలిపారు. ఏబీ కేబుల్స్తో విద్యుత్ షార్ట్సర్క్యూట్లు, అగ్నిప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని అన్నారు.

రైతులకు అదనపు ఆదాయం..

అన్నదాతలపై భారం పడకుండా సబ్సిడీ లేదా ఛార్జీల మినహాయింపునకు ప్రతిపాదన చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. డిస్కంల స్టోర్ల ద్వారా నాణ్యమైన ఏబీ కేబుల్స్ను సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్, ఉద్యాన శాఖల సమన్వయంతో తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ లైన్లను గుర్తిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ఆయిల్పామ్ రైతులకు అదనపు ఆదాయం వస్తుందని వివరించారు. వ్యవసాయ కార్మికులకు మెరుగైన భద్రతే తమ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కేంద్రం సహకరించకపోయినా తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి: సందీప్ కుమార్

'బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని మనం తిప్పికొట్టాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనితీరు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉంది. గతంలో ఐకమత్యంగా పని చేయడం వల్ల 64 సీట్లు వచ్చాయి. జరిగిన అన్ని ఉప ఎన్నికల్లో విజయం సాధించాం. అద్భుతమైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల చేస్తున్నాము. దేశంలో ఎల్నినో వల్ల తీవ్రమైన కరవు ఏర్పడింది. కరవు పరిస్థితులు అధిగమిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తగినంత సహాయ సహకారాలు అందించడం లేదు. కేంద్రం సహాయ నిరాకరణ చేసినా.. కరవును ఎదుర్కొంటూ రాష్ట్రంలో అన్ని రకాలుగా ప్రజల అవసరాలు తీరుస్తున్నాం. మరింత ఉత్సాహంతో పని చేసి వచ్చే ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీతో మరిన్ని అధిక స్థానాలు సంపాదించాలి. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు మరింత కష్టపడి పని చేయాలి. సోనియాగాంధీ రాసిన బిలాంగింగ్ పుస్తకానికి దేశంలో చాలా ప్రాధాన్యత వచ్చింది.

సోనియాగాంధీ చేసిన త్యాగాలు, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ బలిదానాలు ఈ దేశంలో ప్రజల మనసులో ఉన్నాయి' అంటూ ఇన్చార్జి సందీప్ కాంగ్రెస్ శ్రేణులనుద్దేశిస్తూ ప్రసంగించారు.

ముక్త్ నషా ఈవెంట్కు ప్రభాస్ను ఆహ్వానించిన కిషన్ రెడ్డి.. ప్రత్యేక టీషర్ట్ల ఆవిష్కరణ

- ప్రభాస్తో భేటీ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానం
-'హైదరాబాద్ వాక్స్' ప్రచార టీషర్ట్లను ఆవిష్కరించిన ప్రభాస్
- మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం గళమెత్తాలని పిలుపు

దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో భాగస్వామ్యం కావాల్సిందిగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్కు ఆహ్వానం అందింది. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నేడు ప్రభాస్తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇవాళ హైదరాబాద్ లో ప్రభాస్ నివాసానికి వెళ్లిన ఆయన.. కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి మద్దతు ఇవ్వాలని కోరారు. సమాజంలో, ముఖ్యంగా యువతలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రభాస్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంయుక్తంగా 'హైదరాబాద్ వాక్స్ -- నషా ముక్త్ భారత్' కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక టీషర్ట్లను ఆవిష్కరించారు.

దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలనే ప్రధాన సందేశాన్ని ఈ ప్రచారం చాటిచెబుతోంది. ఈ సందర్భంగా "మాదకద్రవ్యాల రహిత భారత్ కోసం మనమందరం గళమెత్తుదాం!" అంటూ పిలుపునిచ్చారు. యువతలో విపరీతమైన అభిమానం ఉన్న ప్రభాస్ వంటి అగ్ర నటుడు ఈ అవగాహన ఉద్యమానికి మద్దతు తెలపడం ద్వారా సమాజంలో మరింత సానుకూల ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.



తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్.. : బండి సంజయ్

రేపు కరీంనగర్ జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్రను అడ్డుకుంటే గట్టిగా సమాధానం చెప్తామని బండి సంజయ్ హెచ్చరించారు. కాగా.. ఈ యాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పాల్గొననున్నారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అంటే రేవంత్ రెడ్డికి భయం. బీజేపీని తట్టుకునే దమ్ము బీఆర్ఎస్కు, కాంగ్రెస్కు లేదు. కాంగ్రెస్కు బీఆర్ఎస్ ఎలా ప్రత్యర్థి అవుతుందో రేవంత్ రెడ్డి చెప్పాలి. ఫాంహౌస్లో ఉన్న కేసీఆర్.. రేవంత్ రెడ్డికి ప్రత్యర్థినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే అని రేవంత్ వ్యాఖ్యలతో అర్థం అయింది.

తెలంగాణలో త్వరలోనే బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది. కరీంనగర్లో జరగబోయే మహాపాద యాత్రను అడ్డుకోవాలని ప్రయత్నిస్తే.. గట్టిగా సమాధానం చెబుతాం' అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. ఈ మేరకు స్పందిస్తూ.. 'సర్' ప్రక్రియను ఎదుర్కొనేవాళ్లంతా దేశద్రోహులు అని వ్యాఖ్యానించారు.

సంపాదకీయం

రామోజీపై బెడిసికొట్టిన బాబు నిర్ణయం!



ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అప్పుడప్పుడు తప్పులో కాలేస్తుంటారు. ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకుడు చెరుకూరి రామోజీరావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలనే నిర్ణయం ఈ కోవలోకే వస్తుంది. నిజానికి రామోజీరావు జయంతిని 'రాష్ట్ర పండుగ'గా నిర్వహిస్తామని చంద్రబాబు నోరు జారి అన్నారు కానీ, నిజానికి దాని అర్థం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం!మహనీయుల జయంతిని, వర్ధంతిని ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతిదీ వివాదం అవుతోంది. రామోజీరావు జయంతిని నిర్వహించాలనుకోవడం కూడా ఈ బాటలోనే వివాదం అవుతోంది. రామోజీరావును గౌరవించాలన్న ఉద్దేశంతో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆయనకు కీడే ఎక్కువ జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా జయంతిని జరుపుకొనే అర్హత రామోజీరావుకు ఉందా? లేదా? అన్నది అప్రస్తుతం. ఆంధ్రప్రదేశ్ సమాజం ఇప్పుడు వర్గాలు, కులాలు, మతాల వారీగా విడిపోయింది. మీడియా అధిపతులు వివాదాలకు అతీతంగా ఉండటం అసాధ్యం. రామోజీరావు పరిస్థితి కూడా ఇంతే. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం వల్ల ఆయన భువికి దిగి వచ్చి చూసేది ఏమీ ఉండదు. ఆనందించేదీ ఉండదు. రామోజీ మీడియా అధిపతి మాత్రమే కాదు, కమ్మ వర్గానికి చెందిన వారు. ఇంకేముందీ.. బాబు నోటి వెంట ఆ ప్రకటన వెలువడగానే ఆ వర్గాన్ని వ్యతిరేకించే వారంతా నోటికి పని చెప్పారు. మంచి చేయబోతే చెడు ఎదురైనట్టుగా రామోజీని గౌరవించాలనుకున్న బాబు నిర్ణయం బెడిసికొట్టింది. ఈ రెండేళ్లలో పలువురు మహనీయుల జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహిస్తామని ప్రకటించి ఉత్తర్వులు జారీ చేయించారు. నిజానికి.. ఈ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఒక తంతుగా మారిపోయాయి. ఏపీలో దాదాపు 27 మంది జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. నిజానికి చంద్రబాబు సంకుచితంగా ఆలోచించే మనిషి కాదు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఆయన హైదరాబాద్‌లో పలు ప్రాంతాలకు మాజీ ముఖ్యమంత్రుల పేర్లను పెట్టారు.మహనీయులను, జాతిపితగా ప్రకటించుకున్న వారిని కూడా కులం కోణంలోనే చూస్తున్న రోజులివి. ఈ నేపథ్యంలో రామోజీరావు లేదా మరొకరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం అవసరమా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.శకునం చెప్పే బల్లి కుడితిలో పడిందని అంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అప్పుడప్పుడు ఇలాగే చేస్తుంటారు. నిర్ణయాలు తీసుకోవడంలో తాత్సారం చేస్తారని, ఇనుమును కూడా నానబెట్టే ప్రయత్నం చేస్తారని ఆయనకు పేరుంది. సమావేశాలు, బహిరంగ సభలలో తనకు కుడి ఎడమల ఎవరు కూర్చోవాలో కూడా ఆయన ఆచితూచి నిర్ణయిస్తారు. అలాంటి చంద్రబాబు అప్పుడప్పుడు తప్పులో కాలేస్తుంటారు. ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకుడు చెరుకూరి రామోజీరావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలనే నిర్ణయం ఈ కోవలోకే వస్తుంది. నిజానికి రామోజీరావు జయంతిని 'రాష్ట్ర పండుగ'గా నిర్వహిస్తామని చంద్రబాబు నోరు జారి అన్నారు కానీ, నిజానికి దాని అర్థం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం! అంటే, మహాత్మాగాంధీ జయంతి వలె అన్నమాట. మహనీయుల జయంతిని, వర్ధంతిని ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతిదీ వివాదం అవుతోంది. రామోజీరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలనుకోవడం కూడా ఈ బాటలోనే వివాదం అవుతోంది. ఈ నిర్ణయం వల్ల రామోజీరావుకు మంచి జరిగిందా? చెడు జరిగిందా? రామోజీరావును గౌరవించాలన్న ఉద్దేశంతో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రామోజీరావుకు కీడే ఎక్కువ జరిగింది. కీర్తిశేషుడు అని సంబోధించవలసిన వ్యక్తిని ఇప్పుడు వివాదాస్పదుడిని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా జయంతిని జరుపుకొనే అర్హత రామోజీరావుకు ఉందా? లేదా? అన్నది అప్రస్తుతం. ఆంధ్రప్రదేశ్ సమాజం ఇప్పుడు వర్గాలు, కులాలు, మతాల వారీగా విడిపోయింది. ఈ పరిస్థితులలో రామోజీరావు గొప్పవాడా కాదా అన్న చర్చను పక్కన పెడితే... ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని అనుకోవడం అవసరమా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. అనవసరపు రాద్ధాంతం! మీడియా అధిపతులు వివాదాలకు అతీతంగా ఉండటం అసాధ్యం. అందులోనూ ఇప్పుడున్న రాజకీయాల నేపథ్యంలో ఏ ఒక్కరూ వివాదాలకు మినహాయింపు కాలేరు. రామోజీరావు పరిస్థితి కూడా ఇంతే. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనతో రామోజీరావును కూడా విలన్‌గా చూపించే ప్రయత్నాలను ఒక వర్గం వారు చేయడం మొదలుపెట్టారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం వల్ల ఆయన భువికి దిగి వచ్చి చూసేది ఏమీ ఉండదు. ఆనందించేదీ ఉండదు. ఆయన జయంతికి ఆ అర్హత ఉందా? లేదా? అంటే ఎవరి అభిప్రాయం వారిది. రామోజీరావు మీడియా అధిపతి మాత్రమే కాదు, కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. ఇంకేముందీ... చంద్రబాబు నోటి వెంట ఆ ప్రకటన వెలువడగానే ఆ సామాజిక వర్గాన్ని వ్యతిరేకించే వారంతా నోటికి పని చెప్పారు

మరో పోతిరెడ్డిపాడు కానున్న నాగార్జునసాగర్ గండి!

నాడు శ్రీశైలం జలాశయానికి గండి కొట్టి పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా జలాలను తరలించారు.
తొలుత 15 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టుగా ప్రారంభించి,
1500 క్యూసెక్కుల నుండి క్రమంగా 80 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుకున్నారు.
ఇప్పుడు అదే తరహాలో నాగార్జునసాగర్ ఉమ్మడి జలాశయం నుంచి 7 టీఎంసీల నీటిని తరలించే మరో ప్రాజెక్టుకు తెరలేపారు.
విభజన చట్టానికి తూట్లు పొడుస్తూ..
ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 84(3)(అఅ), షెడ్యూల్ 11లోని పేరా 7 ప్రకారం.. కృష్ణా, గోదావరి నదీ జలాలపై కొత్త ప్రాజెక్టులు చేపట్టాలంటే సంబంధిత బోర్డుల పరిశీలన, కేంద్ర జల సంఘం సిఫార్సు, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి.
కానీ ఈ నిబంధనలను పక్కనపెట్టి, తెలంగాణకు కనీస సమాచారం ఇవ్వకుండా, అనుమతులు పొందకుండానే ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను 50 శాతం వరకు పూర్తి చేయడం ఆందోళనకరం.
తెలంగాణ ప్రాజెక్టులకు విభజన చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డంకులు సృష్టించే ఏపీ.. తాను మాత్రం అదే చట్టాన్ని ఉల్లంఘిస్తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంది?
నాగార్జునసాగర్ మరో పోతిరెడ్డిపాడు కాకముందే తెలంగాణ ప్రభుత్వం మేల్కొని అడ్డుకోవాలి.
తెలంగాణ జల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది!



(సేకరణ: ఏనుగుల వీరాంజనేయులు సీనియర్ జర్నలిస్ట్)

సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదా ద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలోనిర్వహించిన సదర్ సమ్మే ళన కార్యక్రమానికి భువనగిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..సదర్ సమ్మేళనంలో పాల్గొ ని యాదవ సోదరులకు శుభా కాంక్షలు తెలియజేశారు. యాదవ సమాజం ఐక్యతకు, సంస్కృతి సంప్రదా యాల పరి రక్షణకు సదర్ సమ్మేళనం ఒక చక్కని వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందు కు సాగుతూ



అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి -రవి కుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల- వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాం గ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, ప్రజాప్రతినిధులు,కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు,శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ,సంఘం స భ్యులు,యాదవ సోదరులు తది తరులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిల ఏకగ్రీవంగా ఎన్నిక

తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లె టిక్స్ అసోసియేషన్ ణూూూ వార్షి క సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ఎన్నికలు పెన్షనర్స్ భ వన్‌లో అత్యంత ఘనంగా నిర్వ హించబడ్డాయి.తెలంగాణ అథ్లె టిక్స్ అసోసియేషన్ నిబంధన లకు అనుగుణంగా, 2026, 30 కాలానికి గాను నూతన ఆఫీస్ బేరర్లు, కార్య వర్గసభ్యులను ఎన్ని కల అధికారి రిటర్నింగ్ ఆఫీసర్ బి.నరేష్ అడ్వకేట్ అధికారికంగా ప్రకటిం చారు. ఈ ఎన్నికల ప్రక్రియకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ణ.ాాూ యాదాద్రి భువనగిరి పరిశీలకులు టి. జాన కిరాములు మరియు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసి యేషన్ పరిశీల కులు కర్రోళ్ల వెంకటస్వామీ హాజ రై ఎన్నికలను పర్యవేక్షించారు. అధ్యక్షులు.పోతంశెట్టి



వెంకటేశ్వ ర్లు,ఉపాధ్యక్షులు.కె.వెంకట రమ ణ,ఎం. వినోద్, ఇ. శిరీష, టి. ఉపేం దర్, ప్రధాన కార్య దర్శి.కోనేటి గోపాల్,కోశాధికారి. గోనూరు శ్రీని వాస్, సంయుక్త కార్యదర్శులు. ఎ. అనిల్ కుమార్,ఆర్. వీరేశం ఆర్. జ్యోతి,జి. సునీల్ కార్యవర్గ సభ్యులు:టి. కోటేశ్వర రావు,పి. అనిత,జె.రామకృష్ణ,కె. హైమావ తి,ఎం.డి. కబీరుద్దీన్,ఎ. మహేష్ జి. సాయి సచిన్,ఐ. సునీత,ఇ. ప్రవీణ్ లు ఎన్నికయ్యారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ వలిగొండ 22-11-2026

వలిగొండ మండల వెంకటాపురం వేములకొండ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవా ల్లో భువనగిరి నియోజకవర్గ శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న అన్నదాన సత్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేవస్థానానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం లో భాగం గా అన్నదాన సత్రం ని ర్మాణంచేవట్టడం సంతోషకర మని అన్నారు.సత్రంనిర్మాణం పూర్త యితే స్వామివారి దర్శనానికి వ చ్చే భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ఎంతో ఉపయోగక రంగా ఉంటుందని పేర్కొన్నారు. అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని,భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప ఆధ్యాత్మిక సేవ అని తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి,భక్తుల సౌక ర్యాల కల్పనకు అవసరమైన సహకారం అందించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్,పిఎసి ఎస్ చైర్మన్ గరిసె రవి,స్థానిక స ర్పంచులు,మండలకాంగ్రెస్ అధ్య క్షులు బత్తిని సహదేవ్,సీనియర్ నాయకులు,ఆలయ జూ



వెంకట య్య,ఆలయ అర్చకులు,దేవస్థా న కమిటీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

-ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా. కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్.

తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

పట్టణంలోని 31వ వార్డు బంజా రాహిల్స్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 31వ వార్డు కౌన్సి లర్ సుమయ్యా తబస్సుమ్ షఫీ క్ అహ్మద్ మాట్లాడుతూ... భువ నగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలను అర్హు లైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామ ని తెలిపారు. ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి దురదృష్టవ శాత్తూ మరణించి నప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికా కుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందు తుందని వివరించారు.ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడం. కుటుంబ పెద్ద మరణిం చినప్పు డు ఆర్థిక భరోసా అందించడం. పేద, మధ్య తరగతి కుటుంబాల కు ఆర్థిక రక్షణ కల్పిం చడం. అర్హులైన కుటుంబాలకు బీమా సదుపాయం అందించడం. బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభు త్వమే చెల్లించడం. రేషన్ కార్డు కలిగిన కుటుంబం లో ఒకరికి మాత్రమే బీమా సదు పాయం. బీమా పొందే వ్యక్తి వయ స్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి.ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర వివరాలు సమర్పించాలి.బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందుతుంది. ఈ కార్యక్రమంలో అధికారి పొట్ట శ్రీనివాస్, ఆపరేటర్ మహేశ్వరి, ఏరియా సూప ర్వైజర్ ప్రశాంతి, చిత్రమ్ నరేష్,బానోతు సంతోష్ నాయక్, బానోత్ జ్యోతి,భార్గవ్, అనూష,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

వసూళ్ల రాణి సుజాత నాయక్, నీ స్థాయి మర్చిపోయి మాట్లాడుతున్నావు

ఎల్.బి.నగర్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

గత ఎన్నికల్లో బీజేపీ పార్టీ నీకు బీఫామ్ ఇచ్చి, కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తే, నీ విజయం కోసం ఎంతోమంది కార్యకర్తలు నిస్వార్థంగా కష్టపడి పనిచేశారు. వారి శ్రమను, నమ్మకాన్ని గుర్తించకుండా నీ స్వార్థ ప్రయోజనాల కోసం నీ మూడున్నర సంవత్సరాల రాజకీయ జీవితంలో బిజెపి నుండి బిఆర్ఎస్, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి 3 పార్టీలు మారిన చరిత్ర నీది. నీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తల నమ్మకాన్నే వమ్ము చేసిన నువ్వా మా సుధీర్ అన్న గురించి మాట్లాడేది?రాజకీయాల్లో విమర్శలు చేసే ముందు నీ గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకో. గతంలో నువ్వు కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు ఎవరమ్మా వసూళ్లు చేసింది? రెండు, మూడు సార్లు నిన్ను, నీ పక్కన ఉండే పిఎ వెధవను ప్రజాక్షేత్రంలో ఉంటూ వసూళ్లు మానుకోండి అని సుధీర్ అన్న మందలించింది వాస్తవం కాదా? అయినా మీరు వసూళ్ల దందా ఆపకపోవడంతో సుధీర్ రెడ్డి మిమ్మల్ని మరలా గట్టిగా మందలించడంతో మీ ఆటలు సాగవు అని, మీరు బయటికి వచ్చి పార్టీ మారి, ఇపుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని జనాలకు తెలియదా?రోజూ వసూళ్లు చేసి నీకు రోజుకు రూ.20 వేల రూపాయలు తెచ్చి ఇస్తున్న బ్రోకర్ గాడి అరాచకాలు జనాలకు తెలియవు అనుకుంటున్నారా? పాపం మీ భర్త రాంచందర్‌ను కొట్టింది నువ్వా? నీ పిఏ గాడా? మీ దౌర్జన్యాలకు మీ నుండి దూరంగా 3 సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో ఉంటున్నాడు అని జనాలు గుసగుస లాడుతున్నారు. ముందు వాళ్ళకి సమాధానం చెప్పండి. అయినా మాకు ఎందుకు లే మీ కుటుంబ విషయాలు.గతంలో నందనవనం ఖాళీ స్థలంలో షెడ్లను తొలగించి, ఇప్పుడు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అర్హులైన 18 మంది లబ్ధిదారులను నువ్వు, మీ నాయకుడు మధు యాష్కి కి చెప్పి ఇప్పిస్తానని చెప్పి వాళ్లని మభ్య పెట్టి, 5 లక్షలు ఇస్తే ఇప్పిస్తానని నీ ఇంటి చుట్టూ తిప్పుకుంటున్నది వాస్తవం కాదా? గతంలో బీఆర్ఎస్



ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్ లాటరీలో తీసి ఇచ్చారు. మీలాగ దొంగల మాదిరిగా పేదలను మోసం చేసి గుంజుకోలేదు. వసూళ్ల రాణి, పిచ్చి వాగుడు మానకపోతే నీకు, నీ వెంట ఉండే పిఏ గాడికి చెప్పు---దెబ్బలు తప్పవు. జాగ్రత్త.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,రమాదేవి,దీపాచావన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెరువు శివాలయం చైర్మన్ గా కందుల సురేష్

- నేడు ప్రమాణ స్వీకారం
- హాజరుకానున్న కోదాడ ఎంఎల్ఏ ఉత్తమ్ పద్మావతి

సూర్యాపేట/మేళ్ళచెరువు నవంబర్ 22 (బ్యూరో చీఫ్)

మేళ్ళచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న చారిత్రక శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన కందుల సురేష్ ఏకగ్రీవంగా నియమించబడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో దేవాదాయ శాఖ అధికారులు శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంకు నూతన రెన్యువేషన్ పాలకవర్గ కమిటీ శనివారం ప్రకటించారు. కమిటీ చైర్మన్ గా కందుల సురేష్, సభ్యులు గా కందుల రాజారావు, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి బుస్సా రామారావు, బానోత్ లక్ష్మణ్, ముడెం శ్రీనివాస్ రెడ్డి, వరగాని నాగరాజు, బీసం రామ సైదులు, సంగేపు రామకృష్ణ, మక్కా యలమంద, చిన్నపంగు దేవమణి, బేత రవీందర్ రెడ్డి, వేముల వెంకన్న లను నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నేడు ప్రమాణ స్వీకారం.శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం నూతన రెన్యువేషన్ పాలకవర్గ కమిటీ నేడు ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దేవాదాయ శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు.



సిటీ సివిల్ కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

'సురక్షిత బచ్‌పన్ అభియాన్' (Surakshit Bachpan Abhiyan) – ఉపాధ్యాయుల కోసం శిక్షణా కార్యక్రమం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (NALSA) ఆధ్వర్యంలో, గౌరవనీయులైన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (హైదరాబాద్) ఆదేశాల మేరకు, సిటీ సివిల్ కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ (హైదరాబాద్) చైర్మన్ మరియు చీఫ్ జడ్జి శ్రీ ఎస్. శశిధర్ రెడ్డి గారి అధ్యక్షతన, 'సురక్షిత బచ్‌పన్ అభియాన్'లో భాగంగా ఉపాధ్యాయుల కోసం ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఇది పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే చట్టం (POCSO Act, 2012) గురించి పాఠశాలల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వారు: 1) వై. పద్మ, అదనపు చీఫ్ జడ్జి మరియు ఇన్‌ఛార్జ్ చైర్‌పర్సన్, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్; 2) కె. మారుతి దేవి, డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు మరియు XII అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్; 3) శ్రీ ఎన్. వెంకటరామ్, డిస్ట్రిక్ట్ జడ్జి (వాణిజ్య వివాదాల పరిష్కార విభాగం), హైదరాబాద్; 4) శ్రీ బి.



రామారావు, సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇన్‌ఛార్జ్ సెక్రటరీ; 5) రాజేందర్, జిల్లా సంక్షేమ అధికారి (DWO), హైదరాబాద్; 6) కుమారి వందన, సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్. ఈ సందర్భంగా వక్తలుగా పాల్గొన్న 1) కుమారి ఇ. తులసి, సబ్-ఇన్‌స్పెక్టర్, సైబర్ క్రైమ్స్, హైదరాబాద్; 2) కుమారి ఎ. మధునిక, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్, హైదరాబాద్ జిల్లా; 3) శ్రీ నబీ, సభ్యుడు, బాలల సంక్షేమ కమిటీ (Child Welfare Committee); 4) శ్రీ ప్రకాష్, సభ్యుడు, బాలల సంక్షేమ కమిటీ; 5) సిద్ధార్థ, స్టేట్ కోఆర్డినేటర్, ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ --- వీరంతా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బాలల రక్షణ ప్రాముఖ్యతను, పిల్లల భద్రతను నిర్ధారించడంలో విద్యా సంస్థల పాత్రను, అలాగే బాలలపై జరుగుతున్న వేధింపులు మరియు దోపిడీలను అరికట్టడంలో అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, డిప్యూటీ విద్యా అధికారులు, రిసోర్స్ పర్సన్లు మరియు ఇతర భాగస్వాములు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లల హక్కులు, పోక్సో చట్టం మరియు పిల్లలకు సంబంధించిన సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించే కరపత్రాలను అధికారులు విడుదల చేశారు.

మంత్రి, ఎమ్మెల్యే , కేఎల్ఎన్ కు చిత్రపటాలకు పాలాభిషేకం.

కోదాడ,నవంబర్ 22 తెహెల్కా న్యూస్



కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో స్థానిక గౌడ సంఘ నాయకులు మరియు కొత్తగా పెన్షన్స్ వచ్చిన గీత కార్మికుల ఆధ్వర్యంలో మంత్రివర్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు మంత్రివర్యులు ఎమ్మెల్యే సహకారంతో మా నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్ మాకు చేసిన సహాయం ఎన్నటికీ మర్చి పోలేమని వారు గత 25 సంవత్సరాలుగా మా గ్రామంలో మూడు దఫాలుగా లైసెన్సులు పెన్షన్లు ఇప్పించినారు అని గౌడ సంఘీయులను ఆదుకున్న ఘనత కేఎల్ఎన్ కు ద క్కిందని వారు కొనియాడారు ఈ సందర్భంగా ఘనంగా ప్రతి ఒక్కరూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

పెరిగిన చలి..కమ్మేసిన పొగమంచు

-తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

-వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచన

తెహెల్కా న్యూస్ నవంబర్ 22 న్యూస్ డెస్క్:



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది.పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో తెల్లవారుజామున చలి ప్రభావం అధికంగా కనిపిస్తోంది.సంగారెడ్డి, మేడ్చల్, మెదక్, హైదరాబాద్ ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉదయం వేళ రహదారులపై పొగమంచు కారణంగా దృశ్యమానత తగ్గడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.ముఖ్యంగా హైవేలు,ప్రధాన రహదారులపై ప్రయాణించే వారు వేగాన్ని నియంత్రిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెల్లవారుజామున ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

మున్సిపాలిటీ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ చేతుల మీదుగా హావెల్స్ లక్కీ డ్రా విజేతలకు బహుమతుల పంపిణీ



తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

భువనగిరి పట్టణంలో కొత్తగా ప్రారంభించిన హావెల్స్ ఎలక్ట్రికల్ షోరూం ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన మెగా లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదా నోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై లక్కీ డ్రా విజేతలకు స్వ యంగా బహుమతులు అందజే శారు.చైర్మన్ చేతుల మీదుగా విజేతలు,బహుమతులు అందు కున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ.. భువన గిరిలో వ్యాపారాలు అభి వృద్ధి చెందడం సంతోషకరం. కస్టమర్లకు ఇలాంటి లక్కీ డ్రాలు, ఆఫర్లు ఇవ్వడంద్వారావ్యాపారు లు,ప్రజల మధ్య అనుబంధం పె రుగుతుంది. షోరూం యజమా ని వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,కౌన్సిల ర్,గుర్రాల సంతోష శ్రీనివాస్,షో రూం యజమాని సభానాకర్ వెంకటేష్,లక్కీ డ్రాలో పాల్గొన్న కస్టమర్లు,స్థానిక ప్రజలు పాల్గొ న్నారు.

మాజీ శాసనమండలి సభ్యుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమనాయ కుడు మాజీ శాసనమండలి సభ్యుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి 90 జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భువనగిరి డివిజన్ ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా మాజీ శాసన మండలి సభ్యుడు ఎలిమినేటి కృష్ణారెడ్డిని సన్మానం చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడు తూ.. మాజీ శాసన మండలి సభ్యుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఇలాంటి జన్మదిన మరెన్నో జరు పుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజూపూర్ మాజీ సర్పంచ్ బొమ్మరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణా రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.

భువనగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి 90వ జన్మదినాన్ని పురస్కరించు కుని,BRS పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వె ళ్లి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా చింతల మాట్లా డుతూ.. ఎలిమినేటి కృష్ణారెడ్డి కి ఆయురా రోగ్యాలు,సుఖసంతో షాలు కలగాలని,నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాల ని ఆకాంక్షించారు.వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు మ దారం రాము కుమార్,పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,దం డబోయిన బాలరాజు యాదవ్, కట్కూరి నరేష్,మోతె మనోహర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం.. నీలం మధు ముదిరాజ్

-చిన్నారుల ఆరోగ్య భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట..

- రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో..

-ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి : రాష్ట్ర ప్రజలకు నీలం సూచన..

(తెహెల్కా న్యూస్)సంగారెడ్డి నవంబర్ 22:

చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు రెండు చుక్కల ఓరల్ పోలియో వ్యాక్సిన్ (బీఓపీవీ) అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా చిన్నారులకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం రాష్ట్రంలోని తల్లిదండ్రులు బాధ్యతగా భావించాలని కోరారు. పిల్లల ఆరోగ్యంపై పెట్టే శ్రద్ధే రేపటి సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులైన పిలలకు వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ప్రజాప్రభుత్వం చేపడుతున్న



ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నీలం మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గోపాల్, దస్తగిరి, నాయకులు అనిల్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..



బంగారం ధరలు



manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,25,160	10gms
22 kt	₹	1,14,650	10gms
SILVER	₹	1,55,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

నాగోల్‌లో జ్యువెలరీ షాపులో చోరీకి యత్నం

నాగోల్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆనంద్ నగర్ ఎక్స్ రోడ్డులో గల ఆశాపుర పాన్ బ్రోకర్ & జ్యువెలర్స్ దుకాణంలో శనివారం అర్ధరాత్రి ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. ఈ దుకాణాన్ని మహేంద్ర సింగ్ గత తొమ్మిదేళ్లుగా నిర్వహిస్తున్నారు. పక్కనే ఉన్న లావెండర్ బ్యూటీ పార్లర్‌కు ఆనుకుని ఉన్న దుకాణం వెనుక గోడకు రంధ్రం చేసి నిందితులు లోపలికి ప్రవేశించారు.అయితే, నిందితులు ఎలాంటి వస్తువులను అపహరించకపోవడంతో ఆస్తి నష్టం జరగలేదు. సమాచారం అందుకున్న ఎల్‌బీ నగర్ ఏసీపీ బి. రవీంద్రారెడ్డి, క్లూస్ టీమ్, సీసీఎస్ ఎల్‌బీనగర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ నాలుగు వేలిముద్రలను సేకరించింది. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ, ప్రత్యేక



బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

నాగోల్ డివిజన్‌లో పలు శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్తిక వనభోజనాలు కార్యక్రమాల్లో పాల్గొన్న చింతల అరుణ సురేందర్ యాదవ్.



నాగోల్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ డివిజన్ పరిధిలోని నావ ఫంక్షన్ హాల్ మరియు ధర్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వివిధ శుభకార్యాలకు హాజరై, నూతన వధూవరులను మరియు శుభకార్యాల నిర్వాహకులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేసిన నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్.అనంతరం జనప్రియ పార్కు మరియు గౌడ సంఘం లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అలాగే జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం, నాగోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవంలో పాల్గొని సంఘం సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సిద్దాల ఐల్య, వరకుమార్, బిజెపి నాయకులు నరేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అశోక్, సభ్యులు రమేష్, అనిల్, మునేందర్, మరియు పలువురు సంఘ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబటి ఏ30 - వ్యాసాల సంకలనం పుస్తకావిష్కరణ, సాహిత్య సమాలోచన సదస్సు

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 22:



తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహణలో 'అంబటి ఏ30 - అంబటి వెంకన్న సాహితీ యానం (1996-2026)' వ్యాసాల సంకలనం పుస్తకావిష్కరణ మరియు సాహిత్య సమాలోచన సదస్సు రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది.జాబిలి కళామండలి, ఊరికి సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు సాహితీ ప్రేమికులు, రచయితలు, విమర్శకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విచ్చేయుచున్న అతిథులకు నిర్వాహకులు స్వాగతం - సుస్వాగతం పలికారు.మూడు దశాబ్దాల పాటు సాహిత్య రంగంలో అంబటి వెంకన్న చేసిన కృషి, రచనలు, విమర్శనా దృక్పథం గురించి వక్తలు వివరించారు. ఆయన వ్యాసాలు సమాజ చైతన్యానికి, సాహిత్య అభివృద్ధికి దోహదపడ్డాయని కొనియాడారు. ఈ సందర్భంగా వ్యాసాల సంకలనాన్ని ఆవిష్కరించారు. అంబటి వెంకన్న సాహిత్యంపై జరిగిన సమాలోచనలో పలువురు ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆయన రచనలు నేటి యువతకు మార్గదర్శకమని, తెలుగు సాహిత్యంలో ఆయన స్థానం చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రచయితను అతిథులు ఘనంగా సత్కరించారు.

నిర్లక్ష్యం వద్దు.. ప్రతి చిన్నారికి రెండు చుక్కలు

-చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన

-నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు చిరంజీవి గౌడ్.



నాగోల్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, నువ్వుల బండ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ హాల్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు చిరంజీవి గౌడ్, చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారుల ందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో మహమ్మారి లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉష బట్టు, ఆశా వర్కర్ నాగమణి, రాగిరి నందిని,కాలనీ పెద్దలు, పాల్గొన్నారు.

నేషనల్ కరాటే కుంగ్ ఫు మరియు టైక్వాండ్ ఛాంపియన్షిప్స్ వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 22

కూకట్పల్లి నియోజకవర్గం కైతలాపూర్ డివిజన్ ఆంజనేయ నగర్ కమిటీ హాల్ లో 1 నేషనల్ కరాటే కుంగ్ ఫు మరియు టైక్వాండ్ ఛాంపియన్షిప్స్ నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి పి సి సి ఉపాధ్యక్షులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ విచ్చేశారు.ఈ యొక్క కార్యక్రమము లీ కరాటే డో ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది తెలంగాణ నుంచి పలు జిల్లాల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గూడెపు నాగరాజ్, చిన్ను భాష, శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, శంకర్, నాగార్జున, మస్తాన్ రెడ్డి మరియు కరాటే మాస్టర్ సంతోష్ పాల్గొన్నారు.

'అడవిలో అతడు' పుస్తక ఆవిష్కరణ సభ ఘనంగా

-పర్యావరణ ప్రేమికులకు పల్లె సృజన సాదర స్వాగతం

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 22:



ప్రముఖ పర్యావరణ ప్రేమికులు, 'ఫారెస్ట్ మ్యాన్' శ్రీ అంకారావు (జాజి) గారు రచించిన 'అడవిలో అతడు' (నవల) పుస్తక ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ మరియు పర్యావరణ గౌరవ సలహాదారులుగా సేవలందిస్తున్న అంకా రావు అడవి, ప్రకృతి, వన్యప్రాణుల పరిరక్షణ కోసం చేస్తున్న కృషి అంద రికీ స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు. పల్లె సృజన ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'అడవిలో అతడు' నవలలో అడవి జీవితం, మనిషి - ప్రకృతి మధ్య అనుబంధం, అడవిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత హృద్యంగా చిత్రించబడిందని వక్తలు తెలిపారు. ఈ పుస్తకం యువతలో పర్యావరణ స్పృహను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అడవిని ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. రచయితను అతిథులు, సాహితీ ప్రేమికులు, పర్యావరణ వేత్తలు అభినందించారు.

IRCలో ARRB సిస్టమ్స్ స్టాల్‌కు విశేష స్పందన

-కాంప్రహెన్సివ్ పేవ్‌మెంట్ అసెస్‌మెంట్‌లో గ్లోబల్ లీడర్ -

అత్యాధునిక సాంకేతికత ప్రదర్శన



హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 22:

హెచ్‌ఐసీసీలో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్(ఐ ఆర్ సి) ఎగ్జిబిషన్‌లో ఏ ఆర్ ఆర్ బి సిస్టమ్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లోబల్ లీడర్స్ ఇన్ కాంప్రహెన్సివ్ పేవ్‌మెంట్ అసెస్‌మెంట్‌గా పేరు గాంచిన ఏ ఆర్ ఆర్ బి, రహదారి నాణ్యత, పేవ్‌మెంట్ పరీక్ష, నిర్వహణకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతను ప్రదర్శించింది. రహదారి మన్నిక, భద్రత, నిర్వహణ వ్యయం తగ్గింపులో పేవ్‌మెంట్ అసెస్‌మెంట్ కీలకమని, తమ సిస్టమ్స్ ద్వారా రోడ్ల పరిస్థితిని కచ్చితంగా అంచనా వేసి, సకాలంలో మరమ్మతులు చేపట్టవచ్చని ఏ ఆర్ ఆర్ బి ప్రతిని ధులు ఆనంద్ కుమార్ వివరించారు. రిహాబిలిటేషన్ బిజినెస్ సిస్టమ్స్, కంప్లీట్ మెయింటెనెన్స్ సొల్యూషన్స్‌పై సందర్శకులకు అవగాహన కల్పించారు.స్టాల్‌ను ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, రోడ్డు రంగ నిపుణులు, అధికారులు పెద్ద సంఖ్యలో సందర్శించారు. అత్యాధునిక పరికరాలు, డిజిటల్ అసెస్‌మెంట్ విధానాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. సుస్థిరమైన, నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ఏ ఆర్ ఆర్ బి సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందని సందర్శకులు అభిప్రాయపడ్డారు. భారతదేశంలో రోడ్ల అభివృద్ధికి తమ సహకారం కొనసాగుతుందని ఏ ఆర్ ఆర్ బి ప్రతినిధులు తెలిపారు.

నూతన ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జ్ బి.ఎం. సందీప్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.

తెహెల్కా న్యూస్ భువనగిరి 22-11-2026.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనస భ్యులు బీర్ల అయిలయ్య నూత నంగా నియమితులైన ఏఐసీసీ ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ బి. ఎం. సందీప్ ని గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య బి.ఎం. సందీప్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానిం చి శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం,పార్టీ కార్యక్రమాలు,ప్రజా సంక్షేమ పథ కాల అమలు,రానున్న రోజుల్లో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకె ళ్లే అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాయ కత్వంలో రాష్ట్రంలో పార్టీని మ రింత బలోపేతం చేస్తూ,ప్రజా ప్ర భుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందు కు కృషి చేస్తామని ఈ సందర్భం గా బీర్ల అయిలయ్య తెలిపారు

హైటెక్స్‌లో డి ఈ సి గ్రూప్ సత్తా లివన్ గ్రూప్ టూ స్టైంట్స్

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 22:



హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతున్న 85వ ఐఅర్ సి ఎగ్జిబిషన్‌లో డిఇసి గ్రూప్ తన సత్తా చాటుతోంది. వన్ గ్రూప్ టూ స్ట్రెంత్స్ నినాదంతో నిర్మాణం, తయారీ రంగాల్లో తమ బలాన్ని చాటిచెబుతోంది. 1968 నుంచి నిర్మాణ రంగంలో ఉన్న డి ఈ సి గ్రూప్... క్రిసిల్ ఏ ప్లస్ రేటింగ్‌తో రూ. 15,000 కోట్లకు పైగా ప్రాజెక్టులు చేపడుతోంది. నల్గొండ ఆయిపూర్, హైదరాబాద్‌లో 550 ఎకరాల్లో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను నిర్వహిస్తోంది.మాతృ సంస్థ లి డి ఈ సి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ మరియు ప్రాజెక్ట్స్ . సెంట్రల్ విస్టా ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ పున రాభివృద్ధి, తెలంగాణ హైకోర్టు కాంప్లెక్స్, టైమ్స్ ఆసుపత్రి వంటి ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టులను నిర్మించింది. అనుబంధ సంస్థ లి డి ఈ సి ఇండస్ట్రీస్‌లి... అల్యూమినియం ఫార్మ్‌వర్క్ పి ఈ బి డోర్స్, విండోస్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్ తయారు చేస్తోంది. ఫ్యాక్టరీ నుంచి ఫినిష్డ్ సైట్ వరకు క్వాలిటీని అందిస్తోంది.

మొబైల్ ఫోన్లు వాడినందుకు 4,504 మంది డ్రైవర్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడినందుకు నవంబర్ 15, 2026న ప్రారంభించిన ఒక ప్రత్యేక తనిఖీలో భాగంగా, వాహనం నడుపు తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడినందుకు 4,504 మంది వాహనదారులపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరా బాద్, నవంబర్ 22 (: రోడ్డు భద్రతను మెరుగు పరచడానికి మరియు పరధ్యాన డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలను నివారించడానికి జరుగుతున్న నిరంతర ప్రయత్నాల లో భాగంగా, నవంబర్ 15, 2026న ప్రారంభించిన ఒక ప్రత్యేక తనిఖీలో భాగంగా, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడినం దుకు 4,504 మంది వాహనదారులపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. డి. జోయల్ డేవిస్, ఐపిఎస్, జాయింట్ డైరెక్టర్, రోడ్ సేఫ్టీ & ట్రాఫిక్, టి.జి. టిఎమ్ఎఆర్ఎస్, హైదరా బాద్ హెచ్ఎఫ్ఎసి, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ ప్రకారం. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఈ ప్రత్యేక తనిఖీ, సాధారణ ట్రాఫిక్ నిర్వహణ మరియు అమలు కార్యకలాపాలతో పాటుగా నిర్వహించబడుతోంది మరియు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతుంది. గుర్తించిన 4,504 మంది ఉల్లంఘనదారులలో, వీరిలో 3,644 మంది ద్విచక్ర వాహనదారులు, 49 మంది త్రిచక్ర వాహనదారులు, మరియు 811 మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నారు. వాహనం నడుపు తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడటం అనేది ఒక తీవ్రమైన ట్రాఫిక్ ఉల్లంఘన అని, ఇది రహదారి భద్రతకు గణనీయమైన ముప్పును కలిగిస్తుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఇది దృష్టి, చేతి మరియు మానసిక పరధ్యానానికి కారణమై, డ్రైవర్ ఏకాగ్రతను ప్రభావితం చేస్తుంది, ప్రతిచర్య సమయాన్ని నెమ్మదింపజేస్తుంది మరియు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. శ్రద్ధలో క్షణిక మైన లోపం కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీసి, వాహనదారులు, ప్రయాణికులు, పాదచా రులు మరియు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణా లను ప్రమాదంలో పడేస్తుంది. వాహనం నడుపు తున్నప్పుడు మొబైల్ ఫోన్ల వాడకం పట్ల తమ జీరో-టాలరెన్స్ విధానాన్ని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పునరుద్ఘాటించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు పాటించేలా చూడటానికి ప్రత్యేక తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని వారు తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలను మరియు ఇతరుల భద్రతను కాపాడుకోవడానికి ట్రాఫిక్ పోలీసులకు సహకరిం



చాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిం చాలని మరియు వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ పత్రికా ప్రకటనను హైదరాబాద్‌లోని టి.జి. టి.ఎం.ఎ.ఆర్.ఎస్. రోడ్డు భద్రత & ట్రాఫిక్ జాయింట్ డైరెక్టర్, డి. జోయల్ డేవిస్, ఐ.పి.ఎస్. జారీ చేశారు. హెచ్ఎఫ్ఏసి, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్. #హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్, #హైదరాబాద్‌పోలీస్,#రోడ్డుభద్రత, #ట్రాఫిక్ ఉల్లం ఘనలు, #మొబైల్ ఫోన్ వాడకం, #ట్రాఫిక్ అమలు, #సురక్షితంగా డ్రైవ్‌చేయండి, #పరధ్యానంగా డ్రైవింగ్‌చేయడం ఆపండి, #రోడ్డు భద్రత పై అవగాహన.

గోల్నాకలో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ

గోల్నాక తెహెల్కా న్యూస్ నవంబర్ 22



గోల్నాక డివిజన్ పరిధిలోని శంకర్ నగర్‌లో ఉన్న ట్విన్ సిటీస్ స్కూల్‌తో పాటు బస్తీ దవాఖానాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్నాక డివిజన్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి చిన్నారి ఉజ్వల భవిష్యత్తు కోసం రెండు చుక్కల పోలియో మందు తప్పనిసరిగా వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హస్తినాపురం డివిజన్‌లో ఘనంగా గ్యార్మీ షరీఫ్ పండుగ ఉత్సవాలు



ఎల్.బి.నగర్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ కాలనీలో గ్యార్మీ షరీఫ్ పండుగ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని, గ్యార్మీ షరీఫ్ పండుగ విశిష్టతను, హజ్రత్ గౌసే ఆజం వారి ఆధ్యాత్మిక సందేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్యం చారి, ముద్దకోని మనీష్, ముద్దకోని కళ్యాణ్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా, ఇబ్రహీం,రహీం,గౌసే పాక్ జిల్లా కమిటీ సభ్యులు షాకీర్, రఘు తో పాటు పలువురు ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు. మతసామరస్యం, సోదర భావం, సేవాభావానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి.

నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటు

-నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

- గ్రామస్థులకు అవగాహన కల్పించిన నడిగూడెం ఎస్ఐ తేజస్విని.

నడిగూడెం, నవంబర్22 తెహెల్కా న్యూస్

నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో నడిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రిపురవరం గ్రామ కేంద్రంలో నూతనంగా నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజల సహకారం, సమన్వయంతో సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై పోలీసులు అవగాహన కల్పించారు. గ్రామంలో జరిగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, నేరపూరిత ఘటనలను గుర్తించ డం, నేరాల నియంత్రణ, నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరిం చారు. గ్రామ ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ సీసీ కెమెరాల నిర్వహణలో భాగస్వాములు కావాలని నడిగూడెం ఎస్ఐ తేజస్విని సూచించారు.



పల్స్ పోలియో రెండు చుక్కలతో జీవితకాల రక్షణ

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్.బి.నగర్,నవంబర్ 22,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హయత్ నగర్ ప్రైమరీ స్కూల్ అనుమగల్ బస్తి నందు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. పిల్లల ఆరోగ్యమే మన భవిష్యత్తు వారి భవిష్యత్తును కాపాడటం మనందరి బాధ్యత అని తెలు పుతూ,పోలియో రహిత సమాజ నిర్మాణంలో మనమందరం నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధనకు సూర్యాపేట ప్రజల స్పందన గణనీయం

-వంట వార్పు సక్సెస్ పై కృతజ్ఞతా బినందన సమావేశంలో ఉద్యమ నేతలు.

తెహెల్కా న్యూస్ నవంబర్ 22,సూర్యాపేట:



ఉద్యమాలకు పురిటిగడ్డ సూర్యాపేట అన్న నినాదాన్ని బుల్లెట్ ట్రైన్ సాధన వంటవార్పు ద్వారా మరోసారి రుజువైందని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ వెల్లడించారు. ఆదివారం పద్మశాలి భవన్ లో జరిగిన వంటావార్పు సక్సెస్ కృతజ్ఞతాభినందన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమం కానుండి తెలంగాణ సాయుధ పోరాటం తొలి విడత బలి విడత తెలంగాణ ఉద్యమానికి పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేట ప్రజలు ఇంటి ముందుకు వచ్చిన బుల్లెట్ ట్రైన్ ప్రక్కదవ పట్టించే వారి భరతం పట్టేందుకు రోడ్లపైనే వంటలు చేసుకొని భారీగా నిరసన తెలిపిన ఘనత తక్కిందన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ ఇచ్చిన వంటావార్పు కార్యక్రమంలో 100 సెంటర్లకు పైగా రోడ్లపై భోజనాలు ఉండి ముకుమ్మడిగా భోజనాలు చేసిన అందరికీ ఉద్యమ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నాలుగు నెలలుగా కొనసాగిన ఉద్యమంలో బుల్లెట్ ట్రైన్ ని పక్కదోవ పట్టకుండా రెండు ప్రభుత్వాలను దిబ్బంధం చేసి ఆపగలిగాము. మొదటగా ప్రకటించిన ప్రకారం శంషాబాద్ నుండి వయా జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా బుల్లి ట్రైన్ కొనసాగేలా తీవ్రస్థాయిలో మిరిటెంటు ఉద్యమాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పట్టణ ప్రజలతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములై ఉద్యమ కమిటీ ఇచ్చిన పిలుపుకు ముందుకు వచ్చి మనకు వచ్చిన బుల్లెట్ ట్రైన్ మనమే దక్కించుకోవాలని ఇది సూర్యాపేట ప్రజల మనోభావాలకు చెందిన ఆకాంక్ష అని వారన్నారు. వంట వార్పు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన పట్టణ వర్తక,వానిజ్య ,వ్యాపార, వృత్తి, కుల, రాజకీయ, విద్యార్థి, యువజన ,ఉద్యోగ ,విద్య ,కార్మిక, మహిళ, సంఘాలు మరియు మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈనెల 24న కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని 200 మంది మహిళలతో మినీ ట్యాంక్ బండ్ వద్ద బుల్లెట్ ట్రైన్ కార్తీక మహా దీపం కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఉన్న మహిళలు విద్యార్థులు కార్తీక పౌర్ణమి రోజు సద్దలచెరువు ట్యాంకుబండ్ పై సాయంత్రం 6 గంటలకు బుల్లెట్ ట్రైన్ ఆకృతిలో 200 మంది దీపాలు వెలిగించి నిరసన తెలపాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పెద్దిరెడ్డి రాజా, నిమ్మల శ్రీనివాస్ గౌడ్,ధర్మార్జున్, రమణాచారి, చలమల్ల నరసింహ, దేవిడ్ కుమార్, భూపతి రాములు, అనంతుల మధు, వెలుగు వనిత, సకినాల కృష్ణ, నేరెళ్ల మధు, బొమ్మగాని శ్రీనివాస్, సింహాద్రి సట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

భారీగా పతనమైన బిట్ కాయిన్ విలువ

రెండేళ్లలో ఇదే తొలిసారి



బిజినెస్ డిస్క్: ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ కరెన్సీ అయిన బిట్ కాయిన్ విలువ భారీగా తగ్గింది. రెండేళ్ల తరువాత తొలిసారిగా 56 వేల డాలర్లకు కుప్పకూలింది.క్రిప్టో కరెన్సీ అయిన బిట్ కాయిన్ విలువ అంతర్జాతీయ స్థాయిలో భారీగా తగ్గింది. 2024 సెప్టెంబర్‌లో తొలిసారిగా భారీ స్థాయిలో 55,533 డాలర్లకు తగ్గిన దీని విలువ మళ్లీ రెండేళ్ల తరువాత.. ప్రస్తుతం అదే స్థాయిలో తగ్గిపోయింది. 2024 సెప్టెంబర్ తరువాత దీని విలువ నెమ్మదిగా పురోగమిస్తూ 2025 అక్టోబర్ నాటికి గరిష్ఠంగా 1,26,000 డాలర్లకు చేరుకోగా.. ప్రస్తుతం దీని విలువ సగానికి సగానికి సగం పడిపోయింది. ఇంత భారీ స్థాయిలో బిట్ కాయిన్ విలువ తగ్గిపోవడం రెండేళ్లలో ఇదే తొలిసారి. ఏఐ స్టాక్స్‌పై ఆందోళనలు ఉన్న నేపథ్యంలో వడ్డీ రేట్లు పెరుగుతాయన్న భయంతో క్రిప్టో ఈటీఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణల కారణంగానే.. బిట్ కాయిన్ కరెన్సీ విలువ సగానికి సగం పడిపోయిందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

గృహరుణం కేసులో ఎస్‌బీఐకి షాక్.. రోజుకు రూ.5,000 చొప్పున 7 ఏళ్లకు జరిమానా!



గృహ రుణం పూర్తిగా చెల్లించినా ఏళ్ల తరబడి అసలు ఆస్తి పత్రాలు తిరిగి ఇవ్వకుండా ఓ వృద్ధుడిని ఇబ్బందులకు గురిచేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బ్యాంకు సేవా లోపాన్ని తీవ్రంగా పరిగణించిన వినియో గదారుల కమిషన్, బాధితుడికి రోజుకు రూ.5000 చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ జరిమానా మొత్తం రూ.1.35 కోట్లకు పైగా చేరనుండటం బ్యాంకింగ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. 45 రోజుల్లోగా ఈ ఆదేశాలు అమలు చేయాలని కమిషన్ స్పష్టం చేసింది.కేసు వివరాలు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన 70 ఏళ్ల గుల్వీర్ సింగ్ చౌహాన్, 1997లో స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో గృహ రుణం తీసుకుని, తన ఇంటి అసలు సేల్ డీడ్‌ను బ్యాంకులో తనఖా పెట్టారు. ఆయన తన రుణ బకాయిలన్నింటినీ 2019 మే 13 నాటికి పూర్తిగా చెల్లించారు. దీనికి సంబంధించి 2020 ఫిబ్రవరిలో బ్యాంకు నుంచి నో డ్యూ సర్టిఫికేట్ కూడా పొందారు. అయితే, అసలు ఆస్తి పత్రాలు తిరిగి ఇవ్వాలని కోరగా, అవి కనిపించడం లేదంటూ బ్యాంకు అధికారులు ఏళ్ల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అసలు పత్రాలు చేతికి రాకపోవడంతో ఆస్తిపై యాజమాన్య హక్కులు నిరూపించుకోవడానికి, ఇతర అవసరాలకు ఆయన తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏడేళ్లకు పైగా ఎదురుచూసి విసిగిపోయిన గుల్వీర్ సింగ్, 2023 జూన్‌లో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కమిషన్, ఎస్‌బీఐ వైఖరి తీవ్రమైన సేవా లోపమని నిర్ధారించింది. కమిషన్ సంచలన తీర్పు రుణం చెల్లించిన 2019 మే 13వ తేదీ నుంచి అసలు పత్రాలను బాధితుడికి తిరిగి అప్పగించేంత వరకు ప్రతి రోజూ రూ.5000 చొప్పున పరిహారం చెల్లించాలని ఎస్‌బీఐని ఆదేశిం చింది. దీని ప్రకారం, సుమారు ఏడున్నర సంవత్స రాల కాలానికి జరిమానా రూ.1.35 కోట్లకు పైగా ఉంటుంది. దీంతో పాటు న్యాయపరమైన ఖర్చుల కింద మరో రూ.10,000 చెల్లించాలని తీర్పు ఇచ్చిం ది. 45 రోజుల్లోగా ఈ ఆదేశాలను అమలు చేయ కపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

అత్యవసర నిధి ఉందా?



జీవితం మనం ఊహించిన మార్గంలో అరుదుగా సాగుతుంది. ఎన్నో ఎత్తుపల్లాలు ఎదురవుతుండటం సహజం. ఒకరోజు చాలా సజావుగా గడిచిపోతుంది. మర్నాడు ఎలా ఉంటుందో ఊహించలేము. ఏదైనా అనుకోని, అత్యవసర పరిస్థితి ఏర్పడవచ్చు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితి లేదా ఉద్యోగం కోల్పోవడం లేదా ఇళ్లు, వాహనానికి మరమ్మతు చేయాల్సిన పరిస్థితి ఎదురుకావొచ్చు. అయితే ఇలాంటి వాటికయ్యే ఖర్చులను ఎదుర్కోవడానికి ముందుగానే సిద్ధపడి ఉండకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ తరహా అత్యవసర ఖర్చుల కోసం మీరు ఒక అత్యవసర నిధిని గానీ ఏర్పాటు చేసుకుని ఉంటే మీరు అప్పుల కోసం ఇతరుల ముందు చేయి చాచాల్సిన పరిస్థితి గానీ లేదా మీ దీర్ఘకాలిక పొదుపును వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడకుండా ఉంటుంది.జీవన వ్యయాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఆర్థిక పరిస్థితులు మారుతున్నాయి. ఆర్థిక బాధ్యతలు ఎక్కువవుతున్నాయి. ఇలాంటి తరుణంలో అత్యవసర నిధికి మరింత ప్రాధాన్యం ఏర్పడుతోంది. అయితే అత్యవసర నిధి అంటే ఏంటి? దీన్ని ఎలా ఏర్పాటు చేసుకోవాలి? దీనివల్ల ప్రయోజనం ఎంత? అన్న విషయాల గురించి చూద్దాం.. భరోసా కోసం..ఊహించని, అత్యవసర వ్యయాల కోసం మీరు సంపాదించే మొత్తంలో కొంత భాగాన్ని పక్కకు పెడుతూ డబ్బును పోగోసు కోవడాన్ని అత్యవసర నిధిగా చెప్పవచ్చు. దీనివల్ల మీకు చాలా భరోసా ఏర్పడుతుంది. మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడిన సందర్భంలో లేదా ఉద్యోగం పోయినప్పుడు లేదా ఆదాయంలో తాత్కాలికంగా అవరోధాలు ఏర్పడినప్పుడు, వాహనానికి అత్యవసరంగా రిపేర్లు చేయాల్సి వచ్చినప్పుడు, అనుకోకుండా ప్రయాణించాల్సి వచ్చినప్పుడు ఇది మీకు ఆర్థిక దన్నును ఇస్తుంది. ఈ నిధి ఉన్నట్టయితే మీరు ఊహించని ఖర్చులు ఎదురైనా అంత ఆందోళన చెందాల్సిన అవసరం ఏర్పడదు.

గణేశ్ 'డబుల్'ఆసియా కప్ ఆర్చరీలో రెండు పతకాలు

హాంగ్జౌ (చైనా): తెలుగు యువ ఆర్చర్ గణేశ్ మణిరత్నం తిరుమూరు ఆసియా కప్ ఆర్చరీ ర్యాంకింగ్ మీట్‌లో అదరగొట్టాడు. ఈ టోర్నీలో రెండు రజత పతకాలు నెగ్గి 'డబుల్' సాధించాడు. ఇక, మహిళా ఆర్చర్ ఆదితి స్వామి కూడా టోర్నీలో రెండు పతకాలతో 'డబుల్' దక్కించుకుంది. ఓవరాల్‌గా భారత ఆర్చర్లు 3 రజతాలు, 3 కాంస్యాలతో ఆరు పతకాలు సొంతం చేసుకున్నారు. వీటిలో ఐదు పతకాలు కాంపౌండ్ ఆర్చర్లు నెగ్గగా, ఒక్కటి మాత్రమే రికర్వ్ విభాగంలో రావడం గమనార్హం. నెల్లూరుకు చెందిన 20 ఏళ్ల గణేశ్ కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్లో 146-148తో బెయిలీ వైల్డ్‌మాన్ (ఆస్ట్రేలియా) చేతిలో ఓటమిపాలై రజతం అందుకున్నాడు. ఇక, కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్ ఫైనల్లో గణేశ్, మానవ్ మోహిత్‌లతో కూడిన భారత జట్టు 229-234తో ఆస్ట్రేలియా త్రయం చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. ఇక, మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం ఫైనల్లో చైనా ఆర్చర్ చేతిలో ఓడి రజతం అందుకున్న అదితి.. టీమ్ ఈవెంట్ ప్లేఆఫ్స్ పోరులో ప్రీతికా ప్రదీప్, తేజల్ సాల్వేతో కలిసి కాంస్యం సాధించింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ప్రీతిక కాంస్యం నెగ్గింది. రికర్వ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో ఉజ్వల్, గోల్డీ మిశ్రా, అభ్యుదయ్‌లతో



కూడిన భారత బృందం కాంస్యం సొంతం చేసుకుంది.

శాండ్‌పేపర్ వివాదం.. క్రోనే మ్యాచ్ ఫిక్సింగ్ కంటే పెద్ద స్కాండల్: బాయ్‌కాట్ సంచలన వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 నాటి శాండ్‌పేపర్ వివాదం.. దక్షిణాఫ్రికా క్రికెట్‌లో సంచలనం సృష్టించిన హ్యాన్సీ క్రోనే మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణం కంటే పెద్దదని ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ సర్ జెఫ్రీ బాయ్‌కాట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చూసిన క్రికెట్ కుంభకోణాల్లో ఇదే అతిపెద్దదని ఆయన అభిప్రాయపడ్డారు ఎనిమిదేళ్ల క్రితం దక్షిణాఫ్రికా పర్యటనలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు బంతి ఆకారాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించిన విషయం తెలిసిందే. అయితే, ఈ విషయం జట్టు మొత్తానికి తెలుసని ఇటీవల ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబ్ర'లో పేర్కొనడంతో ఈ వివాదం మళ్లీ రాజుకుంది. డేవిడ్ వార్నర్ కూడా ఖవాజా వాదనకు మద్దతు పలికాడు. మరోవైపు, ఈ కుట్ర గురించి తనకు తెలియదని కెప్టెన్ పాట్ కమిన్స్ చెప్పగా, నిషేధానికి గురైన కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ మాత్రం ఖవాజా వ్యాఖ్యలను సమర్థించాడు. ఈ నేపథ్యంలో 'ది టెలిగ్రాఫ్' పత్రికకు రాసిన తన కాలమ్‌లో బాయ్‌కాట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "హ్యాన్సీ క్రోనే కుంభకోణంలో కేవలం ఇద్దరు ముగ్గురు ఆటగాళ్ల ప్రమేయం ఉంది. కానీ శాండ్‌పేపర్ వివాదంలో ఆస్ట్రేలియా జట్టు, కోచింగ్ సిబ్బంది అందరూ కలిసికట్టుగా మోసం చేయడానికి కుట్ర పన్నారు. ముగ్గురు ఆటగాళ్లపై నెపం నెట్టి మిగతా వాళ్లు



తప్పించుకున్నారు. ఇది నమ్మశక్యం కాని విషయం" అని బాయ్‌కాట్ పేర్కొన్నారు. అలాగే, అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్‌పై బాయ్‌కాట్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "వార్నర్, స్మిత్‌లకు విధించిన శిక్ష చాలా తక్కువ. వారిపై ఐదేళ్ల నిషేధం విధించాల్సింది. కెప్టెన్‌గా వార్నర్ ఈ ఆలోచన చేసినప్పుడే స్మిత్ అడ్డుకోవాల్సింది. కానీ 'నాకు దీని గురించి తెలియాల్సిన అవసరం లేదు' అని చెబుతూనే, మోసం ద్వారా వచ్చే ప్రయోజనాలను స్వీకరించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. కెప్టెన్‌గా తన బాధ్యతను విస్మరించిన స్మిత్‌ను చరిత్ర క్షమించదు" అని ఆయన ఘాటుగా విశ్లేషించారు.

స్పోర్ట్స్

రాజకీయాల్లోకి టీమిండియా స్పిన్నర్.. బీజేపీలో చేరిన చాహల్!



భారత క్రికెట్ జట్టు స్టార్ లెగ్ స్పిన్నర్, 2024 టీ20 ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడైన యుజ్వేంద్ర చాహల్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాడు. చాహల్ శనివారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరాడు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం అతడికి కీలక బాధ్యతలు అప్పగించింది. బీజేపీ ఓబీసీ మోర్చా ఢిల్లీ విభాగం కార్యవర్గంలో చాహల్‌ను 'ప్రత్యేక ఆహ్వానితుడు'గా నియమించింది.బీజేపీలో చేరిన అనంతరం చాహల్ సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపాడు. "బీజేపీ కుటుంబంలో నాకు చోటు, గౌరవం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు అమర్‌పాల్ మౌర్యకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని చాహల్ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నాడు.36 ఏళ్ల చాహల్ 2016 నుంచి 2024 వరకు భారత్ తరఫున 72 వన్డేలు, 80 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 121 వికెట్లు, టీ20ల్లో 96 వికెట్లు పడగొట్టాడు. టీ20 క్రికెట్‌లో 400 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడాడు. 2025 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ జట్టు చాహల్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసింది.

మగబిడ్డ పుట్టడంతో నెట్టింట వైరల్ అవుతున్న సమంత పాత వీడియో

ఆనాటి జోస్యం నిజమైందా?

ప్రముఖ నటి సమంత పండంటి మగబిడ్డకు జన్మనివ్వడం తెలిసిందే. నవంబర్ 19న ఆమె సిజేరియన్ ద్వారా బాబుకు జన్మనిచ్చారు. తమ కుమారుడికి 'దేవ్ నిడిమోరు' అని నామకరణం చేసినట్లు సమంత వెల్లడించారు. బాబు రాకతో ఆమె కుటుంబంలోనూ, అభిమానుల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది.ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరు, సమంతలకు ఇది తొలి సంతానం. గతంలో నాగచైతన్యతో విడాకుల అనంతరం, సమంత 2025 డిసెంబర్ 1న రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్నారు. పెళ్లయిన దాదాపు ఏడాది కాలానికి ఈ దంపతులు తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందారు. 'మా ఇంటి బంగారం' సినిమా షూటింగ్ సమయంలోనే సమంత గర్భం దాల్చగా, చిత్రం విడుదలైన అనంతరం ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత బేబీ బంప్ ఫొటోలు, సీమంతం వేడుకలు, ప్రెగ్నెన్సీ సమయంలో చేసిన వ్యాయామాలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాబు పుట్టడానికి రెండు రోజుల ముందు కూడా ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ, పుట్టబోయే బిడ్డకు తాము ముందే పేర్లను ఎంపిక చేసి పెట్టుకున్నామని తెలిపారు. అమ్మాయి పుడితే ఒక పేరు, అబ్బాయి పుడితే 'దేవ్ నిడిమోరు' అని పిలవాలని నిర్ణయించుకున్నట్లు ఆమె అప్పట్లోనే స్పష్టం చేశారు. అనుకున్న విధంగానే తమ కుమారుడికి దేవ్ నిడిమోరు అని పేరు పెట్టారు. మరోవైపు, సమంతకు మగబిడ్డ జన్మించడంతో 2014 నాటి ఒక పాత వీడియో క్లిప్ సోషల్ మీడియాలో ప్రస్తుతం జోరుగా వైరల్ అవుతోంది. ప్రముఖ యాంకర్ ప్రదీప్ మాచిరాజు నిర్వహించిన 'కొంచెం టచ్ లో ఉంటే చెప్తా' టాక్ షోలో పాల్గొన్న సమయంలో ఓ జ్యోతిష్యుడు సమంత జాతకం చూసి మాట్లాడారు. ఆమెకు భవిష్యత్తులో ఇద్దరు పిల్లలు పుడతారని, అందులో మొదటి సంతానంగా మగబిడ్డ జన్మిస్తాడని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు సమంత తొలి సంతానంగా మగబిడ్డకే జన్మనివ్వడంతో, నాడు ఆ జ్యోతిష్యుడు చెప్పిన జోస్యం నిజమైందంటూ నెటిజన్లు ఆ వీడియోను విపరీతంగా షేర్ చేస్తున్నారు. సమంత, రాజ్ నిడిమోరుల కలయికలో గతంలో 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ 2, 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి విజయవంతమైన వెబ్ సిరీస్‌లు వచ్చాయి. సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' చిత్రానికి రాజ్ నిడిమోరు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. వివాహం తర్వాత సమంత నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. జీవితంలో సరికొత్త దశలోకి అడుగుపెట్టిన ఈ దంపతులకు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.





అల్లు సినిమాస్‌లో టికెట్లు బ్లాక్..?

వెంటనే స్పందించిన అల్లు అరవింద్

హైదరాబాద్‌లోని ప్రముఖ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌లో టికెట్ల రిజర్వేషన్‌కు సంబంధించిన ఆరోపణలపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తక్షణమే స్పందించారు. టికెట్ల బ్లాకింగ్ వ్యవహారంపై ప్రేక్షకులు ఫిర్యాదు చేయడంతో, ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నవంబర్ 20న విడుదలైన దుల్కర్ సల్మాన్ చిత్రం 'ఆకాశంలో ఒక తార' ప్రదర్శన అనంతరం అల్లు అరవింద్ థియేటర్ నుంచి బయటకు వస్తుండగా పలువురు సినీ ప్రేక్షకులు ఆయనను కలిశారు. ముఖ్యంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో డాల్బీ స్క్రీన్ టికెట్లను షో ప్రారంభ సమయానికి కొద్దిసేపటి ముందే అందుబాటులోకి తెస్తున్నారని, అంతవరకు కేవలం కింద ఉండే నాలుగు వరుసల సీట్లను మాత్రమే బుకింగ్ కోసం ఉంచుతున్నారని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రేక్షకుల సమస్యను సావధానంగా విన్న అల్లు అరవింద్, ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అక్కడికక్కడే తన థియేటర్ సిబ్బందికి వీడియో కాల్ చేశారు. ఫిర్యాదును స్వయంగా వివరించాలని అక్కడున్న ప్రేక్షకులను కోరారు. అనంతరం ప్రేక్షకులతో మాట్లాడుతూ.. "ఈ వ్యవహారాన్ని నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. కేవలం రెండు వరుసలు మినహా మిగిలిన అన్ని సీట్లను ప్రజల బుకింగ్ కోసం విడుదల చేయాలని సిబ్బందిని ఆదేశిస్తాను" అని స్పష్టమైన భరోసా ఇచ్చారు. అల్లు అరవింద్ ప్రేక్షకులతో మాట్లాడి, సిబ్బందికి





అక్కడికక్కడే సూచనలు చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'తో పాటు ఇతర మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రేక్షకుల సమస్యపై ఆయన వెంటనే స్పందించిన తీరును పలువురు అభినందిస్తున్నారు. కాగా, అల్లు అరవింద్ నిర్మాణంలో వచ్చిన 'ఆకాశంలో ఒక తార' చిత్రం ఇటీవలే థియేటర్లలోకి రాగా, ఆయన రష్మిక మందన్న ప్రధాన పాత్రలో ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌గా తెరకెక్కుతున్న 'ఎమ్మెస్: యాన్ ఆన్-స్క్రీన్ లెగసీ' చిత్ర నిర్మాణంలోనూ భాగస్వామిగా ఉన్నారు.

కేబీసీలో చలించిపోయిన అమితాబ్.. రోజూ 4 వేల మంది ఆకలి తీరుస్తున్న సామాజిక కార్యకర్తకు రూ. 21 లక్షల విరాళం

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన గొప్ప మనసును చాటుకున్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) వేదికపై సిమ్లాకు చెందిన ఓ సామాజిక కార్యకర్త నిస్వార్థ సేవ గురించి తెలుసుకుని చలించిపోయారు. వెంటనే తన వ్యక్తిగత ఖాతా నుంచి ఏకంగా రూ. 21 లక్షల విరాళాన్ని ఆ సంస్థకు అందించారు.దిసిమ్లాకు చెందిన సామాజిక కార్యకర్త సర్బ్‌జీత్ సింగ్ బాబీ 'ఆల్మైటీ బ్లెస్సింగ్స్' అనే స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. ఇటీవల ఆయన కేబీసీ కార్యక్రమంలో 'ఫోర్స్ ఆఫ్ గుడ్' గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవల గురించి తెలుసుకున్న అమితాబ్, కార్యక్రమం పూర్తయిన తర్వాత ప్రశంసల లేఖతో పాటు ఈ భారీ మొత్తాన్ని విరాళంగా పంపారు. ఇది షో తరఫున కాదని, పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా నిరంతర సేవ సర్బ్‌జీత్ సింగ్ బృందం గత 12 ఏళ్లుగా సిమ్లాలోని ఆసుపత్రుల వద్ద రోగుల సహాయకులకు, పేదలకు ఉచితంగా భోజనం అందిస్తోంది. రోగులతో పాటు వచ్చే వారి కుటుంబ సభ్యులు ఆహారం కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా ప్రతిరోజూ సుమారు 4,000 మంది ఆకలి తీరుతోంది. అంతేకాకుండా, గత 28 ఏళ్లుగా ఎవరూ క్లెయిమ్ చేయని అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. రక్తదాన శిబిరాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలను కూడా ఈ సంస్థ చేపడుతోంది.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com